క్లుప్తంగా

ఏజీపీలకు సన్మానం


ఏజీపీలను సన్మానిస్తున్న న్యాయవాదులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని అదనపు జిల్లా కోర్టు, మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో 78వ స్వాతంత్య్ర దినోత్సవం గురువారం నిర్వహించారు. అదనపు జిల్లా న్యాయస్థానంలో న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు, మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో రెండో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడారు. ఎందరో త్యాగధనుల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్య్ర ఫలితాలు అందరికీ అందేలా న్యాయవాదులు కృషి చేయాలన్నారు. ముందుగా సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని న్యాయమూర్తులు స్వీకరించారు. అనంతరం ఇటీవల ఏజీపీలుగా నియామకమైన సీనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య, నడిపెల్లి కిషన్‌రావు, చెలికల పద్మజను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొటం సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, నాయకులు రామటెంకి శ్రీనివాస్, పులిపాక ప్రవీణ్‌కుమార్, గుజ్జేటి సత్యనారాయణ, ఇరుగురాల మహేందర్, సంతోష్, గోసిక ప్రకాశ్, మాట్ల భానుకృష్ణ, వరలక్ష్మి, పింగిళి విశ్వేశ్వరరావు, గంట నారాయణ, రవీందర్‌సింగ్, దాసరి భవాని, శైలజ, సంజయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు గురువారం ట్రినిటి హైస్కూల్ విద్యార్థులు నిత్యావసర సరుకులు అందజేశారు. స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా పండ్లు, మిఠాయిలను ప్రిన్సిపాల్ రమేశ్ తదితరులు అందజేశారు.

కార్యదర్శికి సన్మానం


కార్యదర్శిని సన్మానిస్తున్న నాయకులు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన లచ్చయ్యను గురువారం సన్మానించారు. మత్స్యపారిశ్రామిక సహకార సొసైటీ అధ్యక్షుడు కుందేళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కుందేళ్ల సంపత్, డైరెక్టర్లు లచ్చయ్య, సంపత్, మహేశ్, రమేశ్, తిరుపతి, సొసైటీ సభ్యులు ఉన్నారు.

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి


ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

మంథని: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్ అన్నారు. మంథనిలోని బాలికల జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం నిర్వహించిన పీఆర్‌టీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మంథని మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొంతుల కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రం రమేశ్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఉమామహేశ్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా రమాదేవి, కార్యదర్శిగా ఎ.శ్రీకాంత్, మహిళా సెక్రటరీగా శ్రీలతను ఎన్నుకున్నట్లు తెలిపారు.

రేపు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

పాలకుర్తి: ఆలయ ఫౌండేషన్, ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు 17వ తేదీన వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేశ్ గురువారం తెలిపారు. పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, ముఖ్యవక్తగా గంపా నాగేశ్వరరావు, కలెక్టర్ కోయశ్రీహర్ష, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, డీసీపీ చేతన, జిల్లా విద్యాధికారి మాధవి పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఓదెల: రైతులకు రుణమాఫీ చేసినందుకుగాను మండలంలోని ఉప్పరపల్లెలో సీఎం రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు హరికాంత్, నితిన్, రాజయ్య, శ్రీకాంత్, అయోధ్య, రాజయ్య, దస్తగిరి, రంజిత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు


పెద్దపల్లిరూరల్: మున్సిపల్ ఆఫీసులో జాతీయ పతాకం ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ మమతారెడ్డి


రామగుండం: పతాకావిష్కరణ చేసిన బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సంధ్యారాణి


పెద్దపల్లి జిల్లా కోర్టులో జెండా ఎగురవేస్తున్న జిల్లా జడ్జి


ధర్మారం: జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి వెంకట్ సచిన్‌రెడ్డి


జ్యోతినగర్: జెండా వందన చేస్తున్న కౌశిక హరి


గోదావరిఖని: జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్


యైటింక్లయిన్‌కాలనీ: జెండాకు గౌరవ వందనం చేస్తున్న టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి


సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు అధ్యక్షుడు శ్రీనివాస్

మురిసిన మువ్వన్నెల జెండా

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఊరూరా.. వాడవాడలా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో, సింగిల్ విండో కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. జాతీయ జెండా విశిష్టతను, దేశ సమైక్యత, సమగ్రతను తెలిపేలా చిత్రాలు వేసి ఆకట్టుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్


సుల్తానాబాద్: మున్సిపల్ కార్యాలయం ఎదుట జెండా వందనం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి


ఓదెల: పొత్కపల్లిలో జెండా వందనం


ఎలిగేడు: ధూళికట్టలో జెండావిష్కరణ


కాల్వశ్రీరాంపూర్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శంకర్


గోదావరిఖనిటౌన్: పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..


ముత్తారంలో..


రామగిరి: సెంటనరీకాలనీ జీఎం కార్యాలయంలో..


కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో..


జూలపల్లి: తహసీల్దారు కార్యాలయం ఎదుట..


పాలకుర్తి: విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

రైల్వేగేట్ మరమ్మతు.. ప్రయాణికుల నరకయాతన

ఓదెల: కాజీపేట్ నుంచి బల్హర్షా సెక్షన్ల మధ్యలోని ఓదెల రైల్వేస్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగు గేట్ మరమ్మతు పనులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులనుంచి చేపడుతున్న మరమ్మతు పనులతో 108, 104కు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ఆరు నెలలకు ఒకసారి జరిగే పనులతో ప్రయాణికులు, గ్రామస్తులు నరకయాతన పడుతున్నారు. రైల్వేశాఖ ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేసి మరమ్మతు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



ఓదెలలో మూసి ఉన్న లెవల్ క్రాసింగు గేట్



తోస్తేనే.. కదులుతా

జ్యోతినగర్: చెత్తను తరలించే ఆటో ట్రాలీ రోడ్డుపై మొరాయించింది. ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్‌లో చెత్తను తరలించే ఆటో ట్రాలీ గురువారం రోడ్డుపై స్టార్టింగ్ సమస్యతో ఆగిపోయింది. తోస్తేనే కదులుతా అన్నట్టు ముందుకు కదలక పోవడంతో చెత్త సేకరించే మహిళా కార్మికురాలు ఆటో ట్రాలీని తోయడంతో అక్కడి నుంచి కదిలింది. మున్సిపల్ పనితీరు వలే ఆటో ట్రాలీ ఉందని ఇది చూసిన స్థానికులు అనుకుంటున్నారు.

దాడి చేశారని ఇరువర్గాల ఫిర్యాదు

గోదావరిఖని: స్థానిక బస్టాండ్ కాలనీకి చెందిన సింగరేణి మహిళా నాయకురాలిపై గురువారం ఉదయం జరిగిన దాడి చర్చనీయాంశంగా మారింది. అదే ప్రాంతానికి చెందిన ఏఐటీయూసీ నాయకుడు మడ్డి ఎల్లాగౌడ్ అతని అనుచరులు తనను ఇంటికి పిలిచి దాడి చేశారని పోలీస్‌స్టేషన్‌లో మహిళా నాయకురాలు స్వప్న ఫిర్యాదు చేసింది. తమ ఇంటికి వచ్చి తమపై దౌర్జన్యం చేసిందని మడ్డి ఎల్లాగౌడ్, అతని అనుచరులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

రామగిరి: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన కల్వచర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం నగదు ప్రోత్సాహకం అందించారు. సౌమిత్రి నారాయణచార్యులు జ్ఞాపకార్థం భార్య సౌమిత్రి సుగుణమ్మ, కుమారుడు తిరుమలాచార్యులు నగదు ప్రోత్సాహకం అందజేశారు. కారుపాకల కీర్తనకు రూ.5వేలు, యాదగిరి భావనకు రూ.3వేలు, కందికట్ల అంకితకు రూ.2వేలు పాఠశాలలో అందజేశారు. మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టె సందీప్ ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన జెట్టి కొమురయ్య(55) కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికులు, కుటుంబ వివరాల ప్రకారం జూలపల్లి మండలం నిమ్మపల్లి (తూంకుంటపల్లి)కి చెందిన కొమురయ్య ఉపాధి కోసం 15ఏళ్ల క్రితం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్‌కు వచ్చాడు. ఉపాధి లేక 8ఏళ్ల క్రితం ముంబయికి వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నాడు. రెండు నెలల క్రితం సుల్తాన్‌పూర్‌కు వచ్చిన కొమురయ్య గత ఆదివారం జ్వరం బారిన పడ్డాడు. స్థానికంగా వైద్యం పొందినా తగ్గకపోవడంతో కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషజ్వరంతో మృతి చెందినట్లు వారు ఆరోపిస్తున్నారు.

నేడు సెంటనరీకాలనీ బంద్

రామగిరి: బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ ఆలయలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శుక్రవారం సెంటనరీకాలనీ పట్టణ బంద్ నిర్వహించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్తక, వాణిజ్య, వ్యాపార సంస్థలకు సంబంధించిన దుకాణ సముదాయలు, హోటల్స్ శుక్రవారం బంద్ పాటించాలని కోరారు.

నగర అభివృద్ధే లక్ష్యం


గౌరవ వందనం చేస్తున్న మేయర్ అనిల్‌కుమార్

కోల్‌సిటీ: స్వాతంత్య్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని రామగుండం నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ గురువారం జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో అభివృద్ధికి నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఆయన చొరవతోనే మంజూరైన రూ.32 కోట్లతో లక్ష్మీనగర్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. కమిషనర్ శ్రీకాంత్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాల రాజ్‌కుమార్, నాయకులు తానిపర్తి గోపాల్‌రావు, కల్వల సంజీవ్, నగరపాలక సంస్థ కార్యదర్శి రాజు, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, ఈఈ రామన్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం



గోదావరిఖని: రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన ఉత్తమ ఉద్యోగులను ఆర్జీ–1 జీఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ గురువారం ఘనంగా సన్మానించారు. వేర్వేరు ఏరియాల్లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవం వేడుకల్లో ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఘనంగా మక్కాన్‌సింగ్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలు గురువారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేశ్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సనాఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో అన్నదానం, నాయకుడు కొప్పుల శంకర్ కాంట్రాక్టు వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు.

జ్యోతినగర్: మేడిపల్లి సెంటర్‌లో కాంగ్రెస్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. మేడిపల్లి సెంటర్‌లోని సాయి సేవాసమితిలో జిల్లా అన్-రికగ్నైజ్డ్ ఎంప్లాయిస్ సెక్టార్ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాబా ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి మొక్కలు నాటారు. గోదావరిఖని ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ


గోదావరిఖని: రక్తదానం చేస్తున్న అభిమానులు

రామగుండం: రైల్వేస్టేషన్‌లో భిక్షాటకులకు మాజీ కౌన్సిలర్ ఇసంపెల్లి అంజులు, ఎమ్మెల్యే సోదరుడు అయోధ్యసింగ్‌ఠాకూర్ దుప్పట్లు పంపిణీ చేశారు. హౌసింగ్‌బోర్డు కాలనీలో మాజీ కార్పొరేటర్ నస్రీన్ బేగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

గోదావరిఖనిటౌన్: పద్మశాలి సేవా సంఘం సభ్యులు స్థానిక మార్కండేయ శివాలయంలో గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు.

పాలకుర్తి: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలను గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద కేశోరాం పర్మినెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కేశోరాం సిమెంట్ కర్మాగారం వర్కర్స్‌క్లబ్‌లో అజంతా మహిళా మండలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

స్వాతంత్య్ర పోరాటమే ఆదర్శంగా ఉద్యమిద్దాం

సుల్తానాబాద్: స్వాతంత్య్ర పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ఐక్య ఉద్యమాలకు కార్మికులు సన్నద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించి వేయడానికి పరిపాలకులు 44 కార్మిక చట్టాలను కేవలం 4కోడ్‌లు గా కుదించి కార్మికులను, ఉద్యోగులను బానిసలుగా తయారు చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు.

వాయుపుత్ర ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ వాయుపుత్ర ఆటో యూనియన్ కార్యవర్గ ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా బండారి కొమురయ్య, ఉపాధ్యక్షుడిగా అల్లంల పోచాలు, క్యాషియర్‌గా చిలుముల రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ నియమ నిబంధనల మేరకు సభ్యులు కార్యకలాపాలు కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. వివిధ రూట్లలో సీరియల్, ఎంగేజి, ప్యాసింజర్ అద్దెలు యూనియన్ తీర్మానం మేరకే నడుచుకోవాలన్నారు. ప్యాసింజర్లను గమ్యానికి చేర్చడంలో సత్ప్రవర్తనతో ఉండాలని అధ్యక్షుడు బండారి కొమురయ్య సూచించారు.

ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది


అన్నయ్యగౌడ్ ఇంట్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

సుల్తానాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ కట్టుబడి ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. జిల్లా కేంద్రంలో స్వాతంత్య్ర వేడుకలు ముగించుకొని వెళ్తుండగా సుల్తానాబాద్ మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు పొన్నం చంద్రయ్యగౌడ్, వహీద్, అంతటి సాగర్‌గౌడ్, దున్నపోతుల మధు పాల్గొన్నారు.